WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వ్యక్తి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
వరంగల్
గురువారం 17 అక్టోబర్ 2024
పేజీలు :8
హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం

# గ్రూపులు ఉండడం పార్టీకి నష్టం

## ఎమ్మెల్యేలతో అంతరం రాకుండా చూసుకోవాలి

## మంత్రి సురేఖకు పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ ఆదేశం

## పీసీసీ చీఫ్‌ను కలిసిన వరంగల్ ఉమ్మడి జిల్లా శాసనసభ్యులు

## సురేఖ తీరుపై పీసీసీ చీఫ్‌కు వివరించిన ఎమ్మెల్యేలు



**వరంగల్**

'ఒకే పార్టీలో ఉంటూ ఘర్షణలు సరికాదు. మంత్రి హెూ దాలో ఉండి దానికి అనుగుణంగా వ్యవహరించాలి. సొంత పార్టీ కార్యకర్తల మధ్య దూరం పెరగకుండా జాగ్రత్తగా ఉండాలి. కార్యకర్తల మధ్య గొడవలు రాకుండా మ నమే చూడాలి. స్థానిక ఎన్నికల ముందు గ్రూపులు ఉం డడం పార్టీకి నష్టం చేస్తుంది. మంత్రిగా ఎమ్మెల్యేలతో స మన్వయం చేసుకోవాలి. ఇప్పటి నుంచి ఎవరితో అంత రం రాకుండా చూసుకోండి' అని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ మంత్రి కొండా సురేఖను ఆదేశించినట్లు తెలిసింది. మంత్రి సురేఖ వైఖరితో వరంగల్ ఉమ్మడి జి ల్లాలో జరిగిన పరిణామాలపై వరంగల్ లోక్‌సభ పరిధిలోని ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, ఎం యశస్వినీరెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సార య్య, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు బుధవారం - మిగతా3లో



# పార్టీలో మాకు ప్రాధాన్యం లేదా?

## ఇందిరమ్మ కమిటీల్లో మాకు స్థానం కల్పించరా?

## నిన్నగాక మొన్నొచ్చిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన వర్గీయులకేమో అందలమా?

## కరుణాపురం జాతీయ రహదారిపై కాంగ్రెస్ కార్యకర్తల రాస్తారోకో

**ధర్మసాగర్**

'పార్టీని నమ్ముకోవడమే మా పాపమా? కాంగ్రెస్ పటిష్టతకు కష్టపడుతుంటే కనీ సం గుర్తింపునివ్వరా? ఇందిరమ్మ కమిటీల్లో మాకు స్థానం కల్పించరా? నిన్నగాక మొన్నచ్చిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన వర్గీయులకేమో అందలమా?' అంటూ కాంగ్రెస్ కార్యకర్తలు మండిపడ్డారు. ధర్మసాగర్ మండలం కరుణాపురం జాతీయ రహదారిపై మండల కో ఆర్డినేటర్ కొత్తపల్లి భిక్షపతి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బుధవారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పదేళ్ల నుంచి కాంగ్రెస్‌లో ఉంటూ పార్టీ కోసం పనిచేస్తున్నామన్నారు. కాగా, ఎమ్మెల్యే కడియం వర్గీయులు గ్రామాల్లో జరిగే కల్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాల సమాచారం తమకు చెప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ ఉన్నా ఎమ్మెల్యే వర్గీయులే ముందువరుసలో ఉంటూ తమకు ప్రాధాన్యం ఇవ్వడం లేదన్నారు. - మిగతా3లో

# ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

## లేకపోతే నిరసన ఉధృతం చేస్తాం

## టీపీడీఎంఏ డిమాండ్

## హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా

**హనుమకొండ**

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీ రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్స్ వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. మూడు రోజులుగా కళాశాలల నిరవధిక బంద్‌లో పాల్గొంటూ బాలసముద్రంలోని ఏకశిల పార్కు ఎదుట శాంతి దీక్ష చేపట్టారు. టీపీడీఎంఏ పిలుపు మేరకు - మిగతా3లో



## యంగ్ ఇండియా స్కూల్‌కు మంత్రి దామోదర రాజనర్సింహ భూమి పూజ

**సంగారెడ్డి :** ఆందోల్ నియోజకవర్గం బస్వపూర్ లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి మంత్రి దామోదర రాజనర్సింహ భూమియ పూజ చేసారు. మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రావడంలో ఆనాడు కీలక పాత్ర నాదే. సమైక్యాంధ్ర లోనే నేను డిప్యూటీ సీఎంగా ఉన్నాను. అప్పుడూ ఇప్పుడు నేను ఒకేలా ఉన్నాను..ఉంటాను. పదవితో నాకు సంబంధం లేదు...మనిషికి ప్రాంత ప్రీతి ఉండాలి. చేసిన మంచిని ప్రజలు చెప్పుకోరు జనాల్లో ఎంత చేసినా నాకేంటి అనే వైఖరి వచ్చింది. ఆందోల్ లో విద్యాసంస్థలు కావాలని నన్ను ఎవరు అడగలేదు.. అయినా లేని విద్యా సంస్థ అంటూ లేదు. నాడు నియోజకవర్గానికి విద్యాలయాలు తెస్తే నేడు ఆస్పత్రులు తెస్తున్నా. ఎన్నికలు సహజం రాజకీయ నాయకుడు ఏం చేశాడనేది ముఖ్యం. సింగూరు ప్రాజెక్టుని టూరిజం స్పాట్ గా మార్చేందుకు కృషి చేస్తామని అన్నారు.

## హిందూవులు ఏకం కావాలి

**సికింద్రాబాద్ :** దేవాలయాలపై దాడులు జరిగినప్పుడు అన్ని పార్టీలు అన్ని వర్గాల ప్రజలు స్పందించి అండగా నిలవాలని జనసేన తెలంగాణ అధ్యక్షుడు శంకర్ గౌడ్ తెలిపారు. రెండు రోజుల క్రితం దుండగులు దుశ్చర్యకు పాల్పడిన కుమ్మరిగూడ లోని ముత్యాలమ్మ దేవాలయాన్ని శంకర్ జన సేన నేతలతో కలిసి సందర్శించారు. మౌన దీక్ష చేస్తున్న స్థానికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల అప్పుడే కాకుండా ఇలాంటి పరిస్థితులలో హిందువులంతా ఏకమై బలంగా నిలబడితే ఇలాంటి సంఘటనలు జరగవని అన్నారు. నిందితుడు సలీంను పూర్తిగా విచారించి అతని వెనుక ఎవరి హస్తముందో, ఉగ్ర కోణం ఉన్నదా, లేఖ రాజకీయ కోణం ఉన్నద అనే విషయాన్ని లోతుగా విచారణ జరపాలని కోరారు. దేవాలయాలపై దాడులు జరగకుండా దేశవ్యాప్తంగా ధర్మరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలని జనసేన జాతీయస్థాయిలో పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి సంఘటనలపై స్పందించి ఒక ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## అక్రమ సంబంధానికి చిన్నారి బలి

**కుత్బుల్లాపూర్ :** ఓ వివాహిత మీద కన్నేసిన దుర్మార్గుడు తనకు అడ్డొస్తుందనే ఉద్దేశంతో ఏడేళ్ల బాలికను కిరాత కంగా హతమార్చాడు. హైదరాబాద్లోని సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో దసరా రోజు జరిగిన ఈ దారుణం చోటు చేసుకుంది. ఆదిలా బాద్ జిల్లా బేల మండలం పాటగూడ గ్రామానికి చెందిన మిత్రమ్ ప్రభాకర్ (40) ఏడు నెలల క్రితం హైదరాబాద్ వచ్చాడు. కూలి పనులు చేసుకునే అతను, పాటగూడ గ్రామానికే చెందిన ఇద్దరు కుమార్తె లున్న మహిళతో కలిసి కుత్బుల్లాపూర్ పరిధి సూరారం జీవన్ జ్యోతినగర్ లో ఉంటున్నాడు. ఆమె పెద్ద కుమార్తెకు ఏడేళ్లు. ప్రభాకర్ కు తన ప్రాంతానికే చెందిన తిరుపతితో పరిచయం ఏర్పడింది. ప్రభాకర్ ఇంట్లో తరచూ ఇద్దరూ మద్యం తాగేవారు. ఆ క్రమంలో మహిళపై కన్నేసిన తిరుపతి.. ప్రభాక ర్ తోపాటు ఇద్దరు పిల్లల అడ్డు తొలగించుకుంటే ఆమెను సొంతం చేసుకోవచ్చని పథకం వేశాడని తెలిపారు పోలీసులు. ఈ క్రమంలో ఈ నెల 12న ఉదయం ఆమె పెద్ద కుమార్తెను ద్విచక్ర వాహనంలో తన ఇంటికి తీసు కెళ్లాడు. మధ్యాహ్నం 3 గంటలకు తిరిగి తీసుకొచ్చి వది లేశాడు. సాయంత్రం 5 గంటల సమయంలో ప్రభాకర్ ఇంటి వద్ద ఎవరూ లేని సమయం చూసి బాలికను మళ్లీ తీసుకెళ్లాడు. పొద్దుపోయే వరకూ ద్విచక్రవాహ నంపై తిప్పుతూ.. చీకటిపడ్డాక మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధి బాసరగడి గ్రామం దగ్గర కత్తితో గొంతు కోసి,కడుపులో పొడిచి చంపే శాడు. బాలిక మరణించినట్లు నిర్ధారించుకున్నాక గోనె సంచిలో మూటకట్టి.. అక్కడికి సమీపంలోని అటవీ ప్రాంతంలో విసిరేశాడు.సూరారం పోలీస్ స్టేషన్ లో బాలిక అదృశ్యమైనట్టు ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యా దుతో పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలించారు. తిరుపతి చిన్నారిని ద్విచక్ర వాహనంలో తీసుకెళ్లినట్లు సీసీ కెమెరాల ద్వారా గుర్తించారు. అప్పట్నుంచి అజ్ఞా తంలో ఉన్న నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించారు. చిన్నారిని హత్య చేసినట్టు నిందితుడు అంగీకరించడంతో, మృత దేహాన్ని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు.నిందుతుడు తిరుపతిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని,సూరారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్ రెడ్డి.

## సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు

**పటాన్ చెరు :** గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన అందిస్తున్నారని, పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని రహదారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇటీవల 20 కోట్ల 80 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసిందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, మంత్రి దామోదర రాజ నరసింహాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. నిధులకు సంబంధించిన వివరాలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వెల్లడించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి కోసం ఇటీవల ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా నూతన రహదారుల నిర్మాణం, బ్రిడ్జిల నిర్మాణానికి 20 కోట్ల 80 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. అతి త్వరలో టెండర్లు పూర్తిచేసి పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే జీఎంఆర్ తెలిపారు. నూతన రహదారుల నిర్మాణంతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

## గురుకులాల విషయంలో డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు

**హైదరాబాద్ :** గురుకుల పాఠశాలల విషయంలో డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇకపై గురుకుల కార్యదర్శి రోజూ ఒక పాఠశాలను పరిశీలించాలని ఆదేశించారు.గురుకుల పాఠశాలలో నాణ్యతతో కూడిన విద్యాబోధన, సౌకర్యాల కల్పన వంటి అంశాలపై ఆ శాఖ కార్యదర్శులతో భట్టి విక్రమార్క సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గురుకుల పాఠశాలల భవనాల అద్దె చెల్లింపునకు నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. అద్దె భవనాల యజమానులతో మాట్లాడి అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గురుకుల కార్యదర్శి క్షేత్ర స్థాయి పరిశీలన వివరాలతో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

## గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం

**హైదరాబాద్ :** గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి కార్యదర్శులు విష్ణునాథ్ విశ్వనాథం, హైదరాబాద్ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజారుద్దీన్, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, సమీరుల్లా, పోటీ చేసిన అభ్యర్థులు, కార్పొరేషన్ చైర్మన్ లు, టీపీసీసీ ఆఫీస్ బేరర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల పై ప్రచారం, పార్టీ పటిష్టత తదితర అంశాలు పై చర్చించారు.

## ఇద్దరు పిల్లల తల్లిపై మోజు పడి,,,

**హైదరాబాద్ :** సూరారం పీఎస్ పరిధిలో నాలుగు రోజుల కనిపించకుండా పోయిన చిన్నారి కేసు విషాదాంతమైంది.హైదరాబాద్ సూరారం బాలిక హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అనుమానితుడిగా తిరుపతి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడంతో కీలక విషయాలు బయటకొచ్చాయి. మొత్తం కుటుంబాన్ని చంపేందుకు నిందితుడి కుట్ర చేసినట్లు పోలీసులు గుర్తించారు. బాలిక తల్లిపై మనసుపడ్డ నిందితుడు తిరుపతి.. ఇద్దరు పిల్లలు, ఆమె భర్తను చంపేందుకు ప్లాన్ చేసినట్లు ఒప్పుకున్నాడు. దానిలో భాగంగానే.. పిల్లల్ని చంపేసి ముళ్ల పొదల్లో పడేయాలని నిర్ణయించుకుని ఒక బాలికను దారుణంగా హత్య చేసిన నిందితుడు.. మరో చిన్నారి హత్యకు సిద్ధమైనట్లు పోలీసుల విచారణలో వెల్లడి కావడం కలకలం రేపుతోంది.

## గ్రూపులు ఉండడం పార్టీకి నష్టం

-మొదటిపేజీ తరువాయి

పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిసి వివరించారు. ఉమ్మడి జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో కొండా సురేఖ జోక్యం వల్ల కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు తయారవుతున్నాయని చెప్పారు. వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ పోలీసు స్టేషన్‌కు స్వయంగా మంత్రి సురే ఖ వెళ్లడంపై పా ర్టీలో, ప్రజల్లో ప్రతికూల చర్చ జరుగుతున్నదని వివరించారు. వరంగల్ లోక్‌సభ పరిధిలోని అన్ని సెగ్మెంట్లలోనూ మంత్రి సురేఖ తీరుతో పార్టీకి ఇబ్బందులు ఉంటున్నాయని తెలిపారు. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ అక్కడి నుంచి మంత్రి సురేఖతో ఫోన్‌లో మాట్లాడారు. వ్యక్తిగత పనుల వల్ల హైదరాబాద్‌కు రాలేకపోయానని, వరంగల్‌లో ఉన్నానని మంత్రి సురేఖ చెప్పినట్లు తెలిసింది. మంత్రి సురేఖ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సమన్వయంతో ముందుకు సాగాలని పీసీసీ చీఫ్ సూచించారు. మంత్రి సురేఖ వైఖరితో ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాల్లో నెలకొంటున్న ఇబ్బందులను వివరించేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు రెండురోజులుగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిసేందుకు ప్రయత్నించారు. అధికారిక కార్యక్రమాలతో బిజీగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి ఈ విషయాన్ని పీసీసీ చీఫ్‌కు అప్పగించారు. మంగళవారం మెద క్, ఆదిలాబాద్ జిల్లాల కాంగ్రెస్ సమీక్షా సమావేశాలు ఉండడంతో పీసీసీ చీఫ్‌ను వీరు కలవలేకపోయారు. బుధవారం సమావేశమై ఉమ్మడి జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ పరిణామాలను వివరించారు.

## పార్టీలో మాకు ప్రాధాన్యం లేదా?

-మొదటిపేజీ తరువాయి

మండలంలోని ఎమ్మెల్యే వర్గీయులు ఓ గ్రామంలో కూర్చుని ఇందిరమ్మ కమిటీలు వేశారని, దీన్ని నిరసిస్తూ రాస్తారోకో చేశామని పేర్కొన్నారు. కమిటీల్లో ఎమ్మెల్యేకు అనుకూలమైన వ్యక్తుల పేర్లు చేర్చారని విమర్శించారు. దీనిని రద్దు చేయాలని, అందరికీ సమాచారం ఇచ్చిన తర్వాతే కమిటీలు వేయాలన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నియోజకవర్గ ఇన్‌చార్జి సింగాపురం ఇందిర తమను పట్టించుకోవడం లేదని ఆవేదన చెందారు. కాగా, విషయం తెలుసుకున్న ఇందిర.. నాయకులతో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు. కార్యక్రమంలో చిల్పూర్ దేవస్థానం డైరెక్టర్ బొలెద్ల వికాస్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు భైరపాక దివాకర్, బీసీ సెల్ మండలాధ్యక్షుడు పెసరు వెంకటయ్య, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు జామీలాల్, శ్రీనివాస్, శశికుమా ర్, కుర్సుపల్లి ప్రశాంత్, కనకం ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

-మొదటిపేజీ తరువాయి

బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సుమారు 70 కళాశాలల యాజమాన్యాలు, సిబ్బందితో కలిసి ఏకశిల పార్కు నుంచి హనుమకొండ కలెక్టరేట్ వరకు సుమారు వెయ్యి మందితో శాంతియుతంగా భారీ ర్యాలీ తీసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు శ్రీధర్‌రావు, రవీంద్రనాథ్, ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఫీ రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో కళాశాలలు నిర్వహించలేని స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఫీ రీయింబర్స్‌మెంట్‌పై సర్కారు స్పందించడంతో పాటు ఫీజు బకాయిలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఇప్పటికే పలుమార్లు ఎమ్మెల్యేలు, మంత్రులు, కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వడంతో పాటు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లినా స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నవంబర్‌లో విడుదల చేసిన టోకెన్ నంబర్లకు సంబంధించిన రూ. 600కోట్లను వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరారు. లేకపోతే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం అందజేశారు. అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ వేణుమాధవ్, హనుమకొండ జిల్లా కో ఆర్డినేటర గోలి వెంకట్ పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో సూడి గేదె మృతి



మరిపెడ,అక్టోబర్16 (ప్రజాజ్యోతి)

విద్యుదఘాతంలో సూడి గేదె మృతి చెందిన సంఘటనమహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. బాధిత రైతు కథనం ప్రకారం మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన రైతు సారంగుల వెంకన్న ఉదయం గేదెను మేత కోసం పొలం వద్దకు తీసుకెళ్ళాడు.ఇటీవల వీచినఈదురుగాలులకు విద్యుత్ తీగలు తెగిపడ్డాయి.మేతకు వెళ్లిన గేదె పత్తి చేనులో తెగిపడి ఉన్న విద్యుత్ తీగలకు ప్రమాదవశాత్తు తగిలింది.దీంతో విద్యుత్ షాక్ గురై సూడి గేదె అక్కడి అక్కడే మృతి చెందింది.మృతి చెందిన గేదె విలువ రూ.90 వేలు ఉంటుందని రైతు బోరున విలపించాడు. గేదె మృతి చెందడంతో ఉపాధి కోల్పోయామని తమను ఆదుకోవాలని రైతు సారంగుల వెంకన్న ప్రభుత్వాన్ని వేడుకున్నాడు.

# యువజన సంఘాలనుంచి దరఖాస్తుల ఆహ్వానం

వర్ధన్నపేట అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):

నెహ్రూ యువ కేంద్ర వరంగల్(ఉమ్మడి జిల్లాలు), యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో యువజన సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడానికి యువజన సంఘాల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఒక ప్రకటనలో తెలిపారు. నెహ్రూ యువ కేంద్ర మరియు యువజన సంఘాల సమన్వయంతో ఉమ్మడి వరంగల్ జిల్లా లో చేపట్టే కార్యక్రమాలకు యువజన సంఘం లోని సభ్యుల వయసు 18 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల లోపు ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే రిజిస్ట్రేషన్ చేసుకున్న లేదా చేసుకోకపోయినా కూడా ఆసక్తిగల యువజన సంఘాల నాయకులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను, యువజన సంఘ ప్రతులను తీసుకుని వచ్చి హన్మకొండలోని న్యూ బస్టాండ్ సమీపంలో గల నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో ఈనెల అనగా అక్టోబర్ 19వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో చేపట్టబోయే యువజన సంక్షేమ కార్యక్రమాలలో యువజన సంఘాలను భాగస్వామ్యం చేయడమే లక్ష్యమని చెప్పారు. మరిన్ని వివరాల కొరకు 0870- 2958776 సంప్రదించండి...

# విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు.





వెంకటాపురం అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) :

ములుగు జిల్లా వెంకటాపురం మండలం డీఎస్సీ 2024 ద్వారా రాష్ట్రంలో పదివేల ఆరు ఉపాధ్యాయ పోస్టులకు గత నాలుగు రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉద్యోగ పత్రాలను పొందగా,మంగళవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి కౌన్సిలింగ్ నందు వెంకటాపురం మండలానికి కేటాయించిన ఉపాధ్యాయుల కౌన్సిలింగ్ లో వెంకటాపురం మండలానికి మొత్తం 40 మంది ఉపాధ్యాయులకు గాను ఎస్ జి టి లో 26 మంది,స్కూల్ అసిస్టెంట్ నందు 10 మంది,లాంగ్వేజ్ పండిట్ నందు ముగ్గురు మొత్తం 40 మంది ఉపాధ్యాయులు వెంకటాపురం మండలానికి కేటాయించగా అందరు ఉపాధ్యాయులు బుధవారం 39 మంది పాఠశాల విధుల్లో చేరినట్లుగా మండల విద్యాశాఖ అధికారి జి వి వి సత్యనారాయణ తెలియజేశారు.వెంకటాపురం మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులను వారికి నియామక పత్రాలు ఇప్పించుటలో సహకరిస్తూ వారిని వారి సంఘంలో చేర్పించుకోవడం జరిగినది.

# వరద బాధితులకు సహాయపడాలి

- ఫౌండర్ డాక్టర్ భూక్యా లాజరస్ లాల్ సింగ్
- సీతారాంతండా బాధితులకు
- బదావో బంజారా ప్రొజెర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ




మరిపెడ,అక్టోబర్16 (ప్రజా జ్యోతి)

వరద ముంపుకు గురైన బాధితులను ఆదుకోవడానికి మానవత్వంతో సేవ చేయాలని బాదావో బంజారాబదావా బంజార ఫోజేర్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ భూక్య లాజరస్ లాల్ సింగ్ అన్నారు.బుధవారం మండలంలోని సీతారాం తండా ముంపు బాధితులకు బియ్యం,నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ ప్రాంతంతో గత 25 ఏళ్లగా సంబంధాలు ఉన్నాయని,పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి దగ్గర గతంలో యాక్సిడెంట్ జరిగిన సందర్భంలో నేను ఒకడిని ఉన్నాను అన్నారు. అంతేగాక వరద ప్రమాదంలో తండ్రి బిడ్డ ఇద్దరు కొట్టకపోవడం నా హృదయం చలించిపోయిందన్నారు.ఆలస్యమైన సరే ఈ ప్రాంత ప్రజలను కలుసుకొని వారికి ఎంతో కొంత సహాయపడాలని ఉద్దేశంతో ఈరోజు సీతారాం తండ రావడం జరిగిందన్నారు. సర్వం కోల్పోయి ఇబ్బందులు పడ్డ వారిని ప్రభుత్వాలు సాయం చేస్తున్న వారి ముఖంలో ఆనందంలేకుండా పోయిందన్నారు. వరద తాకిడికి భయపడిన వారు ఇంకా భయం గుప్పెట్ల నుండి నుండిబయటపడలేకపోతున్నారని తెలిపారు.అందరూ ధైర్యంతో ఉండాలని అన్నిటినీ ఎదుర్కొని ముందుకు సాగాలని కోరారు.ఈకార్యక్రమంలో తండ ధర్మారం మాజీ సర్పంచ్ గుగులోత్ లక్ష్మీ లక్ష్మి,కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా లచ్చన్న ,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆనంద్, ప్రేమ్ సాగర్ సింగ్, మేనేజర్ సోలోమోన్, సంస్థ ప్రతినిధులు రామాచారి, భూఖ్యమన్సూర్ నాయక్,బాలరాజు, సందీప్,సుధాకర్, శంకర్,కిరణ్,సంగీత, రాజ్ కుమార్, శ్రీనివాస్,ఉపేందర్, తండ దవాసులు ఉన్నారు.

# గ్రామాల్లో ఉపాధి కూలీలకు కొత్త పనులను గుర్తించాలి

-కార్యదర్శులతో సమీక్ష సమావేశం



ఆత్మకూరు, అక్టోబర్ 16, (ప్రజా జ్యోతి):

గ్రామాల్లో ఉపాధి కూలీలకు కొత్త పనులను గుర్తించాలని గ్రామీణ అభివృద్ధి అధికారి నాగ పద్మజ తెలిపారు. బుధవారం ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయితీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో గ్రామ పంచాయతీల వారిగా ఉపాధి హామీ పనుల ప్రగతి గురించి అలాగే గ్రామాల వారీగా జరుగుతున్న క్రొత్త పనుల గుర్తింపు ప్రక్రియపై సవివరంగా సమీక్షించడం జరిగింది. అలాగే రాబోయే సంవత్సరానికి నర్సరీ ఏర్పాటుపై సిద్ధంగా ఉండాలని వెంటనే మీ యొక్క టార్గెట్ ప్రకారం నర్సరీకి మట్టి తెప్పించుకొని బ్యాగులు నింపేందుకు సిద్ధంగా ఉండాలని తెలియజేయడం జరిగింది. జిల్లాలో ఆత్మకూరు మండలంకు సంబంధించి ఎక్కువ ఇన్ ప్రోగ్రెస్ పనులు ఉన్నందున వెంటనే పూర్తయిన పనులు అదేవిధంగా అవసరం లేని పనులు కంప్లీట్ స్టేటస్ లోకి మార్చాలని తెలియజేశారు. శానిటేషన్ కు సంబంధించి వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, డ్రైనేజ్, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస రావు, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఏపీవో రాజిరెడ్డి, ఈసీ రాము, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఎలు పాల్గొన్నారు

# విధుల్లో చేరిన DSC-2024 ఉపాధ్యాయులు

**మొగుళ్లపల్లి అక్టోబర్ 16 ప్రజాజ్యోతి:**

మండలంలోని పలు పాఠశాలలకు కేటాయించబడిన 9 మంది ఉపాధ్యాయులు బుధవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు స్థానిక విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి జాయినింగ్ ఆర్డర్లను అందజేశారు. అనంతరం వారు సంబంధిత పాఠశాలల్లో హాజరైనట్టు తెలిపారు. పోతుగల్లు, చింతలపల్లి, మెట్టుపల్లి పాఠశాలలకు ఒకరు చొప్పున తెలుగు పండిట్ లు, ముల్కలపల్లి, పెద్దకోమటిపల్లి, పాత ఇస్సిపేట, వేములపల్లి ప్రాథమిక పాఠశాలలో ఒకరు చొప్పున, మెట్టుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఇద్దరు చొప్పున సెకండరీ గ్రేడ్ టీచర్ లు జాయిన్ అయ్యారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయడానికి నూతన ఉత్సాహంతో పనిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది అరెల్లి చంద్రమౌళి, తోకల వేణు, గడ్డం రాములు, గంపల అనిల్ కుమార్, బట్టల సదయ్య, పాశిగంటి సురేందర్, చెక్క రమేష్, తదితరులు పాల్గొన్నారు.




# నరకాసుర వధకు తగిన ఏర్పాట్లు చేయండి

**– మేయర్ కు వినతి పత్రం అందించిన కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి):**

దీపావళి సందర్భంగా అక్టోబర్ 30వ తేదీన ఉర్సు గుట్ట వద్ద జరుగు నరకాసుర వధ ఉత్సవాలకు మహానగర పాలక సంస్థ తరపున తగిన ఏర్పాట్లు చేయాలని కోరుతూ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి ఆధ్వర్యంలో బుధవారం నగర మేయర్ గుండు సుధారాణికి వినతిపత్రం అందజేశారు. ఉత్సవాలకు సుమారు 20వేల మందికి పైగా ప్రజలు హాజరవుతారని, ఉత్సవాన్ని ప్రజలు వీక్షించటానికి ఎల్ఈడి స్క్రీన్లు, భారీకేడ్లు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ నియంత్రణ, త్రాగునీరు, ఫైర్ సిబ్బంది వంటి ఏర్పాట్లు చేయాలని మేయర్ కోరారు. అనంతరం మేయర్ సుధారాణి మాట్లాడుతూ నరకాసుర వధకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేయిస్తానని కమిటీ సభ్యులకు తెలిపారు. ఉత్సవాల విజయవంతానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సహాయ కార్యదర్శి ఆవునూరి రామ్మూర్తి, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్, ఆర్గనైజర్లు దూడ కొమురెల్లి, మిర్యాల ఆదిత్య, కుండే రాజు, సభ్యులు మరుపల్ల శివ, తౌటం నరసింహా, గౌడ రాము, కొమ్ము రాజు, కుండే కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ముల్కనూరులో గ్రామ సింహాల స్వైర విహారం

**భీమదేవరపల్లి, అక్టోబర్ 16, ప్రజా జ్యోతి....**

భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో గ్రామ సింహాలు స్వైర విహారం చేస్తున్నాయి. బుధవారం ముల్కనూరులో నలుగురు వ్యక్తులు గ్రామ సింహాలకు అతి దారుణంగా బలయ్యారు. ములకనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్సను వైద్యులు అందించి 108 వాహనంలో హనుమకొండలోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు చికిత్స చేసి పంపించారు. ఎవరికీ ప్రాణహానిలేదని దశలవారీగా వ్యాక్సిన్ వేసుకోవాలని వైద్యులు సూచించారు. బాధితులు విలేకరులతో మాట్లాడుతూ అధికారులు వీలైనంత త్వరగా కుక్కలపై తగు చర్యలు తీసుకోవాలని లేదంటే వాహనదారులను, వీధులలో తిరిగే చిన్నలను, పెద్దలను గాయాలపాలు చేసే అవకాశం ఉందని ఇకపైన అవి ఎవరిని హానిపర్చకుండా వాటి భారం నుండి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు. అంతేకాకుండా చికిత్స నిమిత్తం ఎంజీఎంకు వెళ్లే అవసరం లేకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే చికిత్సలు అందుబాటులో ఉండాలని సంబంధిత అధికారులను కోరారు.



# సింగరేణి,పుష్పుల్ మధ్యాహ్నం డౌన్ ప్యాసింజర్ ను ఆపాలి

**కేసముద్రం ,అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి ):**

కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి రైల్వే స్టేషన్లు పలు రకాల ప్యాసింజర్ రైళ్లను నిలుపుదల చేయాలని బుధవారం సిపిఎం పార్టీ గోడిశాల వెంకన్న ఆధ్వర్యంలో తాళ్లపూస పెల్లి స్టేషన్ మాస్టర్ కు వినతిపత్రం అందజేసినారు. ఈ కార్యక్రమంలో గోడిశాల వెంకన్న మాట్లాడుతూ గత కరోనా సమయంలో రైలను నిలుపుదల చేసి తాళ్ల పూస పెల్లి రైల్వేస్టేషన్లో ప్యాసింజర్ నిలుపుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. తలపూసపెల్లి రైల్వే స్టేషన్ కు 20 ప్రాంతాల నుంచి ప్రయాణికులు వరంగల్లో మహబూబాబాద్ ఖమ్మం హైదరాబాదు విజవాడ కు రోజువారీగా ప్రయాణిస్తారని తెలిపినారు. తక్షణమే గతంలో హాల్టింగు ప్యాసింజర్ రైళ్లను నిలుపుదల చేయాలని కోరినారు.ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులైన ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే బానోత్ మురళి నాయక్, ప్రత్యేక దృష్టి పెట్టి ప్యాసింజర్ రైళ్లను నిలుపుదల చేసే విధంగా కృషి చేయాలని కోరారు. లేనియెడలా అన్ని ప్రాంతాల రైతాంగం తోటి చట్ట పరిధిలో రైల్ రోకో చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మాద శ్రీనివాస్ గౌడ్ ,తులసి మొగ్గ, రాజశేఖర్ ,మండల బిక్షపతి,పొన్నాల ఉపేందర్ ,తులసి ,మొగ్గ వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.




# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలి

**-ఏబివిపి వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్**

**నర్సంపేట:ప్రజాజ్యోతి**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీవో గతమూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి 7500 కోట్ల రూపాయల బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి విద్యార్థుల ఖాతాల్లో జమ చేయాలని అలాగే విద్యా సంస్థలకు ఫీజు రీయింబర్స్మెంట్ సమయానికి విడుదల చేసి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకొనే పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉంది అని ఆయన అన్నారు, పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ వలన విద్యార్థులు పై చదువులకు దూరం అవుతున్నారని మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసింది అని స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేయకుండా విద్యార్థుల ఉసురు తీసిన ఘనత గత ప్రభుత్వానిది అని మండి పడ్డారు, కొత్త ప్రభుత్వం వస్తె ఇకనైనా విద్యార్థులకు న్యాయం జరుగుతుంది అని ఓటు వేస్తే ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విద్యార్థుల ఖాతాల్లో వేసిన పాపాన పోలేదు అని మండి పడ్డారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సిగ్గు తెచ్చుకొని వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేయాలనీ కోరారు లేదంటే ఉద్యమాలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు.ం

# విద్యార్థులు ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలి

**-మండల విద్యాధికారి లింగాల కుమారస్వామి**




**మొగుళ్లపల్లి అక్టోబర్ 16 ప్రజాజ్యోతి:**

మండల కేంద్రంలోని స్థానిక విద్యావనరుల కేంద్రం లో నిర్వహించే ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి అన్నారు. బుధవారం స్థానిక ఎం ఆర్ సి కార్యాలయంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ సేవలను ఆయన సందర్శించారు. ఈరోజు మేదరమెట్ల, పిడిసిల్ల, ముల్కలపల్లి, మొగుళ్లపల్లి పిల్లలు పాల్గొని సేవలను వినియోగించుకోగా ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శారీరకవైకల్యం కలిగిన 18 సంవత్సరాలలోపు గల దివ్యాంగ పిల్లలకి ఫిజియోథెరపీ చికిత్స ప్రతి బుధవారం ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సేవలను మండలంలోని శారీరక వైకల్యం గల పిల్లలందరూ వినియోగించుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ రమాదేవి, ఐఈఆర్పి లు సదయ్య,సురేందర్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ చంద్రమౌళి, కంప్యూటర్ ఆపరేటర్ వేణు, సిఆర్పిలు హాజరు కావడం జరిగింది.

# ఆత్మీయుల మధ్య విష్ణువర్ధన్ జన్మదిన వేడుకలు



కేసముద్రం, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి ):

జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ . అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత పానుగంటి విష్ణువర్ధన్ జన్మదిన వేడుకలను కేసముద్రం మండల కేంద్రంలో ఆత్మీయుల మధ్య ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామీణ వైద్యులు అలీ బాబా ముఖ్యఅతిథిగా హాజరై విష్ణువర్ధన్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం కేసముద్రం కౌండిన్య గౌడ సేవా సంఘం సభ్యులు గాడిపెల్లి కృష్ణమూర్తి,ఏనిగ శ్రీకాంత్ రెడ్డి,గుండెల నరేష్ శాలువా కప్పి విష్ణువర్ధన్ ను శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అలీబాబా మాట్లాడుతూ పానుగంటి విష్ణువర్ధన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా చేస్తున్నటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు మరియు భారత రాజ్యాంగం కల్పించిన సామాన్య ప్రజల హక్కుల పై చేస్తున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని ప్రతి ఒక్కరు కూడా సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అనంతరం విష్ణువర్ధన్ మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా ప్రత్యక్షంగా .సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## సీఐని కలిసిన నారగోని స్వప్న మురళి




వరంగల్ సిటీ, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి):

నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో ఇటీవల నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకటరత్నం నగర సిటీ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళి గౌడ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు మరియు పెట్రోలింగ్, వివిధ రకాల సమస్యల గురించి చర్చించడం జరిగింది. కార్యక్రమంలో నాగగోని స్వప్న మురళి తో పాటు ఛాంబర్ ఆఫ్ కామర్స్ జాయింట్ సెక్రెటరీ సాగర్ల శ్రీనివాస్, 38వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొచ్చిలి, 36వ డివిజన్ సీనియర్ నాయకులు సార సాంబయ్య, 41వ డివిజన్ అధ్యక్షులు మంద సన్నీ, 23వ డివిజన్ సీనియర్ నాయకులు గుండ శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొలువుల జాతరలో కొలువుతీరిన ఉపాధ్యాయులు

నరసింహుల పేట అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)

బుధవారం రోజున నర్సింహులపేట మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ డీఎస్సీ 2024 లో నూతనంగా ఎంపిక అయిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ రాంమోహన్ రావు ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల పాఠశాలలలో సుమారు 12 మంది ఉపాధ్యాయని ఉపాధ్యాయులు జాయిన్ అవ్వడం జరిగింది. లోక్యా తండాలో ఇద్దరు జయపురంలో ఇద్దరు బంగారు తండలో ఒక్కరూ బొజ్జన్నపేటలో ఇద్దరూ రామన్నగూడెం లో ఒకరు కొమ్ములవంచ లో ఇద్దరు బోడ్కా తండాలో ఒక్కరు నర్సింహులపేట ఉన్నత పాఠశాలలో ఒకరు జాయిన్ అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు ఎర్ర పూర్ణచందర్ సంజీవ విష్ణువర్ధన్ రెడ్డి క్రాంతికుమార్ వేణుగోపాల్ వెంకటేశ్వర్లు జయపాల్ రెడ్డి మహిపాల్ రెడ్డి యాకసాయులు మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# గిరిజనేతరులు సబ్సిడీ ఆయిల్ ఫామ్ మొక్కలను సద్వినియోగం చేసుకోగలరు

కొత్తగూడ అక్టోబర్ 16(ప్రజాజ్యోతి)

ములుగు అసెంబ్లీ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ గంగారం ఉమ్మడి మండలాల ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన నేతరులకు సబ్సిడీపై ఆయిల్పామ్ మొక్కలు డ్రిప్ అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయం తీసుకుంది భూమికి పట్టాలు లేకున్నా కూడా సాగులో ఉన్నటువంటి భూములకు ఆయిల్ ఫామ్ పెట్టుకునే గిరిజన నేతరులకు రైతులకు అవకాశం కల్పించినందుకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ %ం% గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క వారికి ప్రత్యేకంగా కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞతలు తెలిపారు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న రైతులందరూ ఈ అవకాశాన్ని సద్విని చేసుకోగలరని కోరారు కల్పించినందుకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క వారికి ప్రత్యేకంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ నోముల ప్రశాంత్ యాదవ్, జిల్లా ఓ. బి. సి జనరల్ సెక్రటరీ వల్లెపు రంజిత్ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న రైతులందరూ ఈ అవకాశాన్ని సద్విని చేసుకోగలరని కోరారు



# ఉద్యోగ వృత్తిలో బదిలీలు సహజం

-సమాజ సేవ చేయడమే ప్రతి ఉద్యోగి లక్ష్యం

-ట్రాన్స్ కో విద్యుత్ ఏఈ అడ్డగట్ల ప్రమోద్

మొగుళ్లపల్లి అక్టోబర్ 16 ప్రజాజ్యోతి:

ఉద్యోగ వృత్తిలో బదిలీలు సహజమని, ప్రజల మనసులో పేరు ప్రఖ్యాతులుగాంచిన విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ పైసా హరీష్ ను స్థానిక ఉద్యోగులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల ట్రాన్స్ కో ఏఈ అడ్డగట్ల ప్రమోద్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఉద్యోగ వృత్తిలో బదిలీలు సహజమని, సమాజ సేవ చేయడంలోనే ప్రతి ఉద్యోగి లక్ష్యం దాగి ఉంటుందన్నారు. నిరంతరం ప్రజాసేవకే అంకితమైన సబ్ ఇంజనీర్ పైసా హరీష్ బదిలీ మొగుళ్లపల్లి మండలానికి తీరని లోటని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ యాదగిరి , లైన్ ఇన్స్పెక్టర్లు సుధాకర్,శ్రీనివాస్ నాయక్, లైన్ మెన్లు శ్రీనివాస్, అనిల్, సత్యం, జేఎల్ఎంలు రమేష్, మహిపాల్, శంకర్, సంపత్ రావు, అన్ మ్యాన్డ్ వర్కర్స్ కిరణ్, యుగంధర్, నరేష్, అంజి,తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు జంగిటి.విద్యానాథ్

బచ్చన్నపేట అక్టోబర్ 16(ప్రజాజ్యోతి):

మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అందుతాయని జనగామ జిల్లా సీనియర్ నాయకులు జంగిటి. విద్యానాథ్. అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జనగామ నియోజకవర్గంలో డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ద్వారానే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మట్టి రోడ్ల తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని బిటి రోడ్లు ఏర్పాటు చేయాలని, మంజూరు కోసం మంత్రి సీతక్కను కలిసి నిధులు మంజూరు చేయించారని అన్నారు. కానీ టీఆర్ఎస్ నాయకులు మా ఎమ్మెల్యే నిధులు మంజూరుకు కృషి చేశాడు అని అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటే జనగామను అభివృద్ధి చేయలేకపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ఆరోగ్యశ్రీ, ఉచిత బస్సు ,500 కే గ్యాస్ ,ఉచిత కరెంటు,రైతు రుణమాఫీ ఇంకా రానున్న రోజులలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ప్రతి ఇంటింటికి ఈ పథకాలు చేరుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే ఇన్ని పథకాలు అమలుచేసి ఇది ప్రజల పాలన ప్రజా ప్రభుత్వమని నిరూపించుకుందని అన్నారు.



# వచ్చే జనరల్ ఎలక్షన్ 'లో గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే పోటీ చేసి గెలుస్తా

-ప్రజల కోరిక మేరకు ఈ నిర్ణయం
-సమస్యలపై ఎంతో పోరాటం చేశా
-స్పష్టమైన అవగాహన మాత్రం ఉంది
-ఏ పార్టీ నుంచనేది త్వరలో చెబుతా ..
-యువజన నాయకుడు తరుణ్ నాయక్ ..



**కేసముద్రం, అక్టోబర్ 16(ప్రజాజ్యోతి):**
వచ్చే జనరల్ ఎన్నికల్లో సబ్ స్టేషన్ తండా గ్రామ పంచాయతీ సర్పంచిగా పోటీచేసి గెలుస్తానని బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు తరుణ్ నాయక్ ప్రకటించారు. బుధవారం కేసముద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సబ్ స్టేషన్ తండా గ్రామ ప్రజల కోరిక మేరకు ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. సబ్ స్టేషన్ తండా అభివృద్ధి విషయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో క్రియాశీలక పాత్ర పోషించానని గుర్తుచేశారు. ఐదేళ్ళ పాటు గత ప్రభుత్వం లో మంత్రి, ఎంపీ ,ఎమ్మెల్యే , జడ్పీటీసీ దగ్గర నుండి గ్రామంలోని అన్ని వార్డులనూ అభివృద్ధి పథంలో నిలిపానని స్పష్టం చేశారు. అనేక ప్రజాసమస్యలపై ఎన్నో పోరాటాలు చేశానని, గతంలో టిఆర్ఎస్ పార్టీ ఉన్నప్పుడు గ్రామ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, గ్రామ యూత్ ప్రెసిడెంట్ గా , గ్రామ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ గా, తర్వాత మండల స్థాయి లో బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ప్రెసిడెంట్ బాధ్యతలు తీసుకొని సమర్థవంతమైన పాత్ర పోషించినట్లు చెప్పుకొచ్చారు. ప్రజాసమస్యలపై తనకు స్పష్టమైన అవగాహన ఉందని, ఏ పార్టీ నుండి స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తాననే విషయాన్ని త్వరలోనే చెబుతానని అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ లో పదవులను చేపట్టానని, స్థానిక రాజకీయాలతోనే సంతృప్తి చెందానని తెలిపారు. గ్రామస్థాయిలో చిల్లరగా ఉన్న రాజకీయ నేతలతో పోల్చుకునే స్థాయి తనదికాదని, అటువంటి వ్యక్తులను పరిగణనలోకి తీసుకోనని చెప్పారు. సబ్ స్టేషన్ తండా గ్రామ పంచాయతీ విషయంలో ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ప్రజలకు తెలియజేస్తానన్నారు. సర్పంచ్ కు పోటీ చేయాలనే ఆలోచనతో ఉన్నట్లు వివరించారు. సబ్ స్టేషన్ తండా ప్రజలకు ప్రతిరోజూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ పంచాయితీ పరిధిలోని తాగునీరు, డ్రైనేజ్, ఇతర వ్యవస్థలపై పూర్తి అవగాహన ఉందని, సర్పంచ్ కు ఎన్నికై ప్రజలకు మెరుగైన పాలన అందిస్తానని తరుణ్ నాయక్ పేర్కొన్నారు.

# గంజాయి డ్రగ్స్ పై పోలీస్ కళాజాత ప్రదర్శన

**భీమదేవరపల్లి అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి...**
గంజాయ్ డ్రాగ్స్ పై పోలీస్ కళాజాత బృందం లో ప్రదర్శన ఇచ్చారు. బుధవారం మండలంలోని ముల్కనూర్లో జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు రాత్రి 7:00 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ పంచాయితి దగ్గర లో నూతన చట్టాల గురించి తెలియపరుస్తు, గ్రామాల్లోని యువకులు గంజాయి డ్రగ్స్,గుట్కా మత్తు పదార్థాల బారిన పడవద్దని,గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబరుకు సమాచారమందించాలని,అలాగే పిల్లలు మంచిగా చదువు కోవాలని , రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు,డయల్100, సీసీటీవీ కెమెరాలు, వృద్ధ తల్లితండ్రులను మంచిగ చూసుకోవాలని, అలాగే మూఢ నమ్మకాలపై మ్యాజిక్ షో తదితర సామాజిక అంశాలపై పాటల ద్వార వివరిస్తూ, సైబర్ క్రైమ్స్ నాటిక ద్వార ప్రదర్శన చేస్తు 1930 సైబర్ హెల్ప్ లైన్ నంబర్ ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ ఎస్సైసాయిబాబు ,హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరావు , పోలీస్ సిబ్బంది శోభనబాబు,రవి, కళాబృందం ఇంచార్జి ఏ ఎస్ ఐనాగమణి , సభ్యులు హెడ్ కానిస్టేబుల్ విలియమ్, వెంకటేశ్వర్లు,రత్నయ్య, హెూంగార్డ్స్, శ్రీనివాస్ , నారయణ,విక్రమ్ రాజు, చిరంజీవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# టాస్క్ ఫోర్స్ దాడులు

**-16 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత.**

**దామెర, అక్టోబర్ 16, (ప్రజా జ్యోతి):**
అక్రమంగా పీడీఎస్ బియ్యం డంపు చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం టాస్క్ ఫోర్స్ పోలీసులు 16 క్వింటాళ్ల బియ్యం పట్టుకుని సీల్ చేశారు. టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం నడికూడ మండలం కంటాత్మకూర్ గ్రామానికి చెందిన బయ్య కుమారస్వామి, కంటాత్మకూర్ గ్రామానికి చెందిన పల్లెబోయిన అంజలి పీడీఎస్ బియ్యాన్ని డంపు చేసారని పక్కా సమాచారం మేరకు దాడులు చేసినట్లు తెలిపారు. విచారణలో అతడు కంటాత్మకూర్ పరిసర గ్రామాల నుంచి పీడీఎస్ రైస్ కొనుగోలు చేసి అధిక ధరకు రవాణా చేసి విక్రయిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని తదుపరి చర్యల నిమిత్తం దామెర పోలీసులకు అప్పగించారు. ఈ దాడుల్లో ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, ఆర్ ఎస్సై శరత్, టాస్క్ ఫోర్స్ బృందం పాల్గొన్నారు.




# గుండెపోటుతో హెూంగార్డు గౌస్ పాషా మృతి



**కొడకండ్ల / జనగామ, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) :**
కొడకండ్ల పోలీస్ స్టేషన్ లో హెూమ్ గార్డ్ గా విధులు నిర్వహిస్తున్న గులాం గౌస్ పాషా (48) గుండెపోటుతో బుధవారం ఉదయం ఆకస్మిక మరణం చెందారు. గౌస్ గత 30 సంవత్సరాలుగా హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. దేవరుప్పుల, పాలకుర్తి, జనగామ పోలీస్ స్టేషన్ లలో హెూమ్ గార్డ్ గా విధులు నిర్వర్తించారు. గౌస్ ఆకస్మిక మృతి పట్ల మండల కేంద్రంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన గౌస్ పాషా హెూంగార్డుగా విధులు నిర్వహిస్తూ అందరితో కలివిడిగా, స్నేహపూర్వకంగా ఉంటూ ఆకస్మికంగా మరణించడం పట్ల గ్రామస్తులు తీవ్ర మనోవేదన వ్యక్తం చేశారు. పాలకుర్తి సిఐ మహేందర్ రెడ్డి, కొడకండ్ల ఎస్ఐ సిహెచ్. రాజుతో కలిసి గౌస్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. పలువురు పోలీసు అధికారులు, పోలీసులు, కానిస్టేబుళ్లు, హెూంగార్డుల జిల్లా అధ్యక్షుడు, గౌస్ పార్థివదేహాన్ని సందర్శించి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు గౌస్ పాషా పార్థివ దేహాన్ని సందర్శించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.ం

# శ్రీ ధర్మశాస్త దేవాలయంలో మాలాధారణలు ప్రారంభం



**కేసముద్రం, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలోని ఉప్పరపల్లి రోడ్ లో గల శ్రీధర్మశాస్త అయ్యప్ప దేవాలయంలో దేవాలయ ప్రధాన తాంత్రివర్యులు బ్రహ్మశ్రీ విష్ణు నారాయణ పొట్టి దివ్య హస్తములచే పర్వతగిరి మండలం బూరుగుమల్ల గ్రామం రాంజీ తండాకు చెందిన భక్తులు అయ్యప్ప దీక్ష మాలాధారణ గావించడం జరిగింది. మాలాధరించిన వారిలో దారవత్ వెంకన్న, బానోత్ ధర్మ ,బానోత్ నవీన్ ,ప్రవీణ్, భానోత్ రాజు ,భూక్య వీరన్న, ధరావత్ సురేందర్, గుగులోత్ రాజు ,ధరావత్ వీరన్న, జాటోత్ గోపి, జాటోత్ శ్రీను, దామరవంచ గ్రామం నుండి భూక్య వీరన్న తదితరులు ఉన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లో నిభందనలు పాటించాలి తుడుందెబ్బ

-ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చట్ట విరుద్ధం



**గంగారం అక్టోబర్ 16 ( ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం తమ ఆరు గ్యారంటీ లను అమలు చేయడాన్ని ఆదివాసీ హక్కుల పోరాట సమితి స్వగటిస్తోంది ఏజెన్సీ ప్రాంత చట్టాలకు వ్యతిరేకంగా 33 జీఓ తీసుకువచ్చి ఆదివాసీలకు తీరని అన్యాయం చేస్తోందని తుడుందెబ్బ మండల అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం అన్నారు. గంగారం మండల కేంద్రంలో బుధవారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు1996 పంచాయతీరాజ్ పైసా చట్టం ఎల్ టీ ఆర్ నిభందనలు పాటించకుండా గత ప్రభుత్వం కూడా ఏజెన్సీ నిబంధనకు విరుద్ధగా గిరిజనేతర లబ్ధిదారులకు కొన్ని స్కీం లు ఇవ్వడానికి ప్రయత్నించగా సంఘం కోర్టును అసరించగా అత్యున్నత న్యాయస్థానం షెడ్యూల్డు ప్రాంతంలో నిబంధనల ప్రకారమే ప్రభుత్వ ప్రోత్సహకలుందని హెచ్చరించింది.కోర్టు ఆదేశాలను ప్రకారమే ఇందిరమ్మ లబ్ధిదారులను ఎన్నుకోవాలని,కమిటీలలో కూడా షెడ్యూల్డు తెగలకు మాత్రమే అవకాశం కల్పించాలన్నారు.అనంతరం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మెమొరాండం సమర్పించారు.

# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్ రిమాండ్ కు తరలింపు



**కొడకండ్ల / జనగామ, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) :**

ద్విచక్ర వాహనాలను దొంగలిస్తున్న వ్యక్తిని కొడకండ్ల ఎస్సై సిహెచ్. రాజు బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం మండలం, భీమోలు గ్రామానికి చెందిన దొండపాటి చందు ( గంగరాజు) వయస్సు 31, ఆరు నెలల క్రితం దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామంలో స్ప్లెండర్ బైక్, ఈనెల 12న కొడకండ్ల మండలం లోని మొండ్రాయి గ్రామంలో గ్లామర్ బైక్ లను దొంగలించాడు. సదరు వ్యక్తిని బుధవారం అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై రాజు తెలిపారు. బైక్ దొంగను అరెస్ట్ చేయడం పట్ల ఎస్సై రాజును పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి అభినందించారు.

# పేద ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం

-సిపిఎం

**పాలకుర్తి అక్టోబర్ 10( ప్రజా జ్యోతి )**



పేద ప్రజలు సమస్యల పరిష్కారకి సిపిఎం కార్యకర్తలు సిద్ధంగ ఉండాలని జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్యలు అన్నారు. బుధవారం మండలంలోని బొమ్మ ర గ్రామంలో శాఖ మహాసభ నిర్వహించారు.సోమసత్యం అధ్యక్షతన శాఖ మహాసభలలో సిపిఎం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని,. సిపిఎం పేద వర్గాల ప్రజల కార్మికుల శ్రామికుల పార్టీ అని అన్నారు. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టడమే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మతోన్మాద విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని వారన్నారు. రాష్ట్రంలో పోరాటాలను ప్రారంభించే సమయం ఆసన్నమైందని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లపై పోరాటాలకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను యువకులు గుర్తించి ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. దేశంలో నేడు మతతత్వం పెచరెల్లిపోతుందన్నారు. బిజెపి ప్రభుత్వం పరిపాలన ప్రభుత్వ కార్యక్రమాల్లో మతవిద్దేశాలను రెచ్చగొడుతూ పాలన సాగిస్తున్నారని విమర్శించారు.గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి పార్టీ ఎదుగుదలకు కార్యకర్తలు తోడ్పడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మాసంపల్లి నాగయ్య, ఒగ్గుల కొమురయ్య, ఏనుగ తల సోమన్న, దండబోయిన కొమురయ్య, గుర్రం మల్లేష్, మాన్పాటి జంపయ్య, మాద్రాజు రజిత, చినురి యాదమ్మ, గుర్రం కుమార్, ఒగ్గుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ




– ములుగు జిల్లా కలెక్టర్ దివాకర

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని.. బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. బుదవారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సమావేశంలో అట్రాసిటీ కేసుల పెండింగ్ పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై చర్చించి కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. సమావేశంలో భాగంగా ములుగు జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మణ్ నాయక్ గత సమావేశంలో చర్చించి తీసుకొన్న చర్యల గురించి వివరిస్తూ 36 కేసు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు.వెంకటాపూర్, మంగపేట మండలాల్లోని లాండ్ కేసులను ఎంక్వైరీ చేయాలని తహసిల్దార్లను అదేశించారు.ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ నూతన సభ్యులను నియమించారు. 1. జన్ను రవి 2. చింతకృష్ణ 3. బానోత్ రాము నాయక్ 4. మురుకుట్ల నరేందర్ 5. సునర్కని రాంబాబు ఈ సమావేశం ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిని కలెక్టర్ ఆదేశించారు.క్షేత్ర స్థాయిలో అట్రాసిటీ అంశాలతో ముడి పడి ఉన్న సంఘటనల గురించి ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలని అన్నారు.ఎస్సీ,ఎస్టీ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ లో అందిస్తున్న మెనూ ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలను పరిగణలోకి తీసుకుని సమస్యలు పరిష్కార దిశగా కృషిచేస్తామని కలెక్టర్ తెలిపారు.డిసిఆర్బీ డిఎస్పీ రాములు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకున్నప్పుడు పోలీస్ శాఖ తరపున బాధితులకు తప్పనిసరిగా పూర్తి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామన్నారు.ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ,ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, డిఎంహెచ్ఓ అప్పయ్య, డిపిఓ సురేష్ కుమార్,ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి,తహసీల్దార్లు, ఎంపిడిఓలు,విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి, సునర్కాని రాంబాబు,మురు కుట్ల నరేంద్ర,చింత కృష్ణ, బానోత్ రామునాయక్, తదితరులు పాల్గొన్నారు.



# నిజాలు చెబితే రౌడీషీట్లు తెరుస్తామని బెదిరింపులు

**-పోలీసుల బెదిరింపులను సీపీ దృష్టికి తీసుకెళ్లిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా.**

**-సమ్మక్క జాతర ఘటన పై, పోలీసుల ఓవర్ యాక్షన్ పై శాఖాపరమైన విచారణకు ఆదేశించిన సీపీ.**

**-విచారణాధికారిగా మామునూరు ఏసీపీ తిరుపతిని నియమించిన సీపీ.**

**-ఎన్ హెచ్ ఆర్సీ ఆదేహాలతో విచారణ**

**ఆత్మకూరు, అక్టోబర్ 16, ప్రజా జ్యోతి.**

ఫిబ్రవరి 23 న ఆత్మకూర్ మండలం అగ్రంపాడ్ సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కుటుంబ సభ్యులతో అమ్మవార్ల దర్శనానికి వెళ్లిన సందర్భంలో కొందరు బిఆర్ఎస్ నాయకులు జై తెలంగాణా అని నినాదాయాలు చేశారు. ఈ ఘటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకున్నా రెండు రోజుల అనంతరం ఫిబ్రవరి 25 న పరకాల ఎసిపి కిషోర్ కుమార్, ఆత్మకూరు సిఐ సంతోష్, ఎస్సై దుర్గాప్రసాద్, దామెర ఎస్సై కొంక అశోక్ బిఆర్ఎస్ కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులను, నాయకులను తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో వారి ఇండ్లలోకి చొరబడి అక్రమమగా, అకారణంగా అధికార పార్టీ ఎమ్మెల్యే మెప్పుకోసం కాజిపేట సమీపంలోని టాస్క్ ఫోర్స్ కార్యాలయంలోకి తీసుకెళ్లి థర్డ్ డిగ్రీ ప్రయోగించి చెప్పుకోలేని చోట ఇష్టారీతిన కొట్టడం జరిగింది. వారు నడవలేని పరిస్థితుల్లో ఇక్కడే ఉంటె సమస్యలు తలెత్తుతాయని పోలీసులు వారిపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించాలని ప్రయత్నిస్తున్న తరుణంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విషయం వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝూ కు ఫోన్లో విషయం తెలిపి పరకాల పోలీస్టేషన్ వారే స్వయంగా వెళ్లి భాదితులను తీసుకురావడం జరిగింది. ఈ ఘటనలో బాధితులతో కలిసి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వరంగల్ సిపి కి పిర్యాదుచేయడం జరిగింది. స్పందించిన సిపి, డిసిపి అభ్దుల్ బారితో దర్యాప్తునకు ఆదేశించారు. పలువురు భాదితులను కమిషనరేట్ కి పిలిపించి విచారించిన డిసిపి, నివేదికను సిపికి అందించారు. దీని ఆధారంగానే ఆత్మకూరు ఎస్సై దుర్గాప్రసాద్ ను సస్పెండ్ చేస్తూ సిపి ఉత్తర్వులు జారీ చేశారు. కేసు విచారణలో ఉండగా ఆగని పోలీసుల బెదిరింపులు..వేధింపులు.. కేసు విచారణలో ఉండగా కూడా భాదితులను పోలీసుల బెదిరింపులు ఆగడంలేదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్.ఎచ్.ఆర్.సి నుండి పోలీసులకు నోటీసులు రాగా విచారణ అధికారులుగా జయశంకర్ భూపాలపల్లి అదనపు ఎస్పీ, మామునూరు ఎసిపిలు ఉన్నారని అన్నారు. నోటీసులు త్వరలో తమకు వస్తాయని తెలిసి పరకాల ఎసిపి కిషోర్ కుమార్, ఆత్మకూరు సిఐ సంతోష్, దామెర ఎస్సై అశోక్, సస్పెన్షన్ గురై ప్రస్తుతం వేరే పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై దుర్గా ప్రసాద్ లు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ భాదితులను భయ బ్రా%శీ%తులకు



గురిచేస్తూ, వారి ఇండ్లకు కానిస్టేబుళ్లను పంపిస్తూ,అకారణంగా కొత్త కేసులు బనాయిస్తూ బెదిరిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే బాధితుల్లో కొంత మందిని బెదిరించి తెల్లకాగితాలపై సంతకాలు తీసుకున్నట్లు తెలిసిందన్నారు. మిగతావారికి రాజకీయ భవిష్యత్ లేకుండా చేస్తామని, మీరు ఎలా రోడ్లపై తిరుగుతారో చూస్తామని హెచ్చరిస్తున్నట్లు తెలిసిందన్నారు. అలాగే విచారణ నిమిత్తం నేడు మామునూరు ఏసిపి కార్యాలయంలో భాదితులు వెళుతున్న తరుణంలో పరకాల ఎసిపి. ఆత్మకూరు సిఐల ఆధ్వర్యంలో భాదితుల ఫోన్లను ట్రాప్ చేసి వారి లొకేషన్లను తెలుసుకొని వెంబడించి మరి ఎస్సైలు అశోక్, దుర్గాప్రసాద్ లు కేసు ఉపసంహరించుకోవాలని బెదిరించారని తెలిపారు. తాను అందుబాటులో లేకపోవడంవల్ల ఈ సంఘటనను వివరాలను వరంగల్ సిపి దృష్టికి ఫోన్ ద్వారా తెలపడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ రోజు సాయంత్రం ఏసిపి మామునూర్ కార్యాలయంలో ఎసిపి ఆధ్వర్యంలో ముగ్గురు సభ్యులతో కూడిన విచారణ కమిటీతో సంబంధం లేకపోయినా బాధితులపై ఎవరైతే అక్రమ కేసులు పెట్టి, థర్డ్ డిగ్రీ ప్రయోగించి సస్పెన్షన్ గురైన ఎస్సై దుర్గాప్రసాద్ ను కూర్చోబెట్టుకొని విచారించడం ఏంటని ప్రశ్నించారు. అయినా భాదితులు ధైర్యంగా విచారణ కమిటీకి నిజాలు చెప్తున్న సమయంలో కనుచూపులతో కమిటీ సభ్యుల సమక్షంలో ఎస్సై దుర్గాప్రసాద్ బెదిరించారని అన్నారు. బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులపై అక్రమకేసులు పెట్టి వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్న వారికి శిక్ష పడేవరకు వారి పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని అన్నారు. పోలీసులు అక్రమ కేసులకు భయపడేది లేదని చల్లా ధర్మారెడ్డి అన్నారు.

# జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలి

పాలకుర్తి అక్టోబర్16( ప్రజా జ్యోతి )

జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలని రాష్ట్ర విద్యా పరిరక్షణ కమిటీ ఆదేశాల మేరకు ఈనెల 20 న జిల్లాలో నిర్వహించే విద్యా పరిరక్షణ కమిటీ రౌండ్ టేబుల్ సమావేశానికి పౌర సమాజాన్ని ఆహ్వానిస్తూ బుధవారం మండల విద్యా పరిరక్షణ కమిటీ, ఎం ఈ ఓ పోతుగంటి నరసయ్య ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా మండల విద్యా పరిరక్షణ కమిటీ బాధ్యులు చిదురాల శ్రీనివాస్, మాట్లాడుతూ విద్యా కార్పోరేటికరణను, కేంద్రీకరణను,కాషాయీకరణను ప్రోత్సహించే జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించి పాఠశాల విద్యా వ్యవస్థను ధ్వంసం చేసే విధానాన్ని మానుకోవాలని, విద్యకు కేంద్రం 10 శాతం రాష్ట్రం 20 శాతం నిధులను కేటాయించలని అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి పరచాలని అశాస్త్రీయమైన G O 25 ను ఉపసంహరించి ప్రతి పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయ పోస్టు ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయ నియామకాన్ని చేపట్టి 30 వేల ప్రభుత్వ పాఠశాలలో సమగ్ర మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరచాలనిఅన్నారు. పర్యవేక్షణ పదవులైన ఎంఈఓ,




డిప్యూటీ డి ఈ ఓ ,డి ఈవో ,డైట్ కళాశాల లెక్చరర్ పోస్టుల నుండి మొదలుకొని యూనివర్సిటీ స్థాయిలో అన్ని పోస్టులను నియమించి తెలంగాణ విద్యా వ్యవస్థను అభివృద్ధి పరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా పరిరక్షణ కమిటీ బాధ్యులు వెంకట్ నర్సయ్య, ఎండి షరీఫ్ , శ్రీనివాసు, శేషగిరిరావు కమలాకర్ రెడ్డి సూర్య ప్రకాష్ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రైతులందరికీ రుణమాఫీచేయాలి



**టేకుమట్లఅక్టోబర్16 ప్రజాజ్యోతిన్యూస్**

మండలకేంద్రంలో పత్రికవిలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీఅధ్యక్షులుసట్ల రవిగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీరెండు లక్షలవరకురైతులకు రుణమాఫీచేస్తానని ఎన్నికలసందర్భంగా వాగ్దానంచేసి గద్దెనెక్కినకాంగ్రెస్ పార్టీ రుణమాఫీసగం మందికిరైతులకుచేసి చేతులుదులుపుకొంది అనిఅన్నారు. రుణమాఫీచేయక ఆధార్ కార్డులింకు కాలేదనిరేషన్ కార్డు లేదనిరైతులు సకాలంలోరెన్యువల్ చేసుకోలేదనికుంటి షాకులుచెబుతూప్రతి ఊరిలోసగంమందికి రైతులకురుణమాఫీ కాలేదనిరైతులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు.ఎలాంటి షరతులులేకుండా రైతుకుపట్టాదారు పాసుబుక్ఉందా రైతుకుభూమిఉందా రైతుఅవునా కాదా అనివిషయాన్ని పరిగణలోకితీసుకొని ప్రతిఒక్కరైతుకు రుణమాఫీచేయాలని వారుడిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీరైతుల పక్షానరుణమాఫీ అయ్యేవరకురైతుల కోసంపెద్దఎత్తున ఉద్యమాలుచేసి కాంగ్రెస్ పార్టీమెడలు వంచితీరుతామని రైతులకుఅండగా ఉంటామనివారు అన్నారు.ఈ కార్యక్రమంలోకార్మిక శాఖమండల అధ్యక్షుడునేరెళ్ల రామకృష్ణగౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండలప్రధాన కార్యదర్శిఆకునూరి తిరుపతి,మాజీ సర్పంచులుఉద్దమారి మహేష్,బిల్లాకంటి ఉమేందర్రావు,మారం లింగారెడ్డి,మేకలరాజు, గువ్వాడిలక్షణన్, మహమ్మద్అక్రమ్, శ్రవణ్,చలకాని రాకేష్ తరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



**టేకుమట్లఅక్టోబర్16 ప్రజాజ్యోతిన్యూస్**

మండలంలోని వెల్లంపల్లిగ్రామానికి చెందినసొల్లేటి రాములు,గీసహరీష్ ఆదివారంరాఘవరెడ్డి పేటచలివాగులో మునిగిపోయిమృతి చెందగా,సొల్లేటిరాములు కుటుంబానికి3వేల రూపాయలఆర్థిక సాయంచేసిన బిఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షులుసట్లరవి గౌడ్,మాజీఎంపీపీరెడ్డి మల్లారెడ్డి,మాజీఎంపీటీసీపింగిలివెంకటేశ్వర రెడ్డి,అలాగే బండపల్లిగ్రామంలో ఇటీవలమృతిచెందిన రాగిడిమల్లారెడ్డికుటుంబ సభ్యులను పరిమర్శించిప్రగాడ సానుభూతితెలిపే కుటుంబాలకుఅండగా ఉంటామనివారు అన్నారు.

ఈకార్యక్రమంలోమాజీ సర్పంచులుఓరుగంటి సుధాకర్ గౌడ్,వనమా రామచంద్రు,బిల్లకంటి ఉమేందర్రావు,పోన్నం చంద్రయ్య,మారం లింగారెడ్డి,గువ్వాడి లక్ష్మణ్,మేకలరాజు, వాసాలరవి,పెండ్యాల లింగారెడ్డి,తుమ్మేటి దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మరమ్మత్తుల దృష్ట్యా పలు ప్రాంతాల్లో విద్యుత్ కు అంతరాయం

- ఎన్పీడీసీఎల్ హాసన్ పర్తి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ పి.అశోక్

**హన్మకొండ, అక్టోబర్16(ప్రజా జ్యోతి):**

లైన్ మరమ్మత్తుల దృష్ట్యా హసన్పర్తి మండలంలోని భీమారం మసీద్,భీమారం చర్చ్, బొడ్రాయి, భీమారం గ్రామపంచాయతీ, సత్య సాయి కాలనీ, భీమవరం బ్యాంక్ కాలనీ, యాదవ నగర్, అలకనంద కాలనీ, కాకతీయ నగర్ ప్రాంతాలలో నేడు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎన్పీడీసీఎల్ హాసన్ పర్తి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ పి. అశోక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# మినీ వ్యాన్ యూనియన్ అధ్యక్షులుగా కత్తెరపల్లి సంపత్.



**పరకాల,అక్టోబర్ 16, ప్రజా జ్యోతి.**

పరకాల పట్టణంలోని మినీ వ్యాన్ అసోసియేషన్స్ ఓనర్స్ యూనియన్ అధ్యక్షులుగా కత్తెరపల్లి సంపత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం వ్యాన్ ఓనర్స్ సమావేశం ఏర్పాటు చేసుకొని అధ్యక్షులుగా సంపత్ ను ఉపాధ్యక్షులుగా కక్కెర్ల నాగరాజు, గౌర అధ్యక్షులుగా దోంకేనా శ్రీనివాస్, బస్సూరి ఐలయ్య, క్యాషియర్ గా బుర్ర సదానందం, ప్రధాన కార్యదర్శి సురుగురి శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ మురిపాల గోపాలరావు, కార్యవర్గ సభ్యులుగా అబ్బు ధర్మారెడ్డి, దండ్రి మోహన్, బెజ్జంకి మహేందర్, పూరంశెట్టి బిక్షపతి, నాగపురి రవీందర్, లింగాల రామారావు ఎన్నుకున్నట్లు తెలిపారు.

# నిషేధిత గుట్కా, జర్దా ప్యాకెట్లు పట్టివేత

**నర్సంపేట:ప్రజాజ్యోతి**




నర్సంపేట పట్టణంలోని మనోహర్ కిరాణంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా అమ్ముతున్న10,700 రుపాయల విలువ చేసే పొగాకు ఉత్పత్తులైన అంబర్,గుట్కాలను స్వాధీనం చేసుకున్న నర్సంపేట పోలీసులు,షాపు యాజమానిపై కేసు నమోదు చేసిన నర్సంపేట పట్టణ సిఐ రమణమూర్తి, ఎస్సై రవికుమార్.

# వెంకటాపూర్ ఎస్సై సతీష్ చొరవతో సొంత గ్రామానికి చేరుకున్న కుటుంబం

- పోలీసుల ఆధ్వర్యంలో వదిలిపెట్టిన భూమిని సాగు చేస్తున్న కుటుంబ సభ్యులు
- పోలీసులను అభినందిస్తున్న పెరుకపల్లి గ్రామస్తులు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి)**

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీగా ఉండే పోలీసులు సైతం ఇటీవల కాలంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేక చొరవ తీసుకుంటూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.అదే కోవలో ములుగు జిల్లా వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్ వెంకటాపూర్ మండల ప్రజల మన్ననలు పొందుతున్నారు.ఁవెంకటాపూర్ మండలం పెరుకపల్లి గ్రామంలో గాజబోయిన సమయ్య అనే రైతు కుటుంబంతో సహా జీవనం కొనసాగించేవాడు. తనకు ఉన్న 12 ఎకరాల భూమిలో వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు.ఈ క్రమంలో అదే పెరుకపల్లి గ్రామానికి చెందిన మాదం శివ అనే యువకుడు సమయ్య కుటుంబాన్ని అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టడం మొదలుపెట్టాడు. పలు మార్లు గ్రామస్తుల సమక్షంలో పంచాయతీ పెట్టినప్పటికి శివ ప్రవర్తన లో ఎలాంటి మార్పు రాలేదు.అంతటితో ఆగకుండా శివ అనే యువకుడు సమయ్య కుటుంబానికి రోజురోజుకు మనశ్శాంతిని లేకుండా చేస్తూ వచ్చాడు.ఈ నేపథ్యంలో శివ వేధింపులు తట్టుకోలేక గత నాలుగు సంవత్సరాల క్రితం సమయ్య తన 12ఎకరాల భూమి,ఇల్లు సైతం వదిలి పెట్టి రాత్రికి రాత్రే తన కుటుంబంతో సహా రేగొండ మండలం పోచంపల్లి గ్రామానికి వెళ్ళిపోయాడు. గత కొంతకాలంగా అక్కడ కుటుంబంతో సహా కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో పెరుకపల్లికి చెందిన ఓ మహిళ పట్ల మాదం శివ అసభ్యకరంగా ప్రవర్తించి జైలు పాలయ్యాడు.ఈ క్రమంలో వెంకటాపూర్ ఎస్సై సతీష్ మాదం శివ గురించి ఆరా తీయగా సమయ్య కుటుంబం గురించి తెలిసింది.వెంటనే ఎస్సై సతీష్ సమయ్య కుటుంబాన్ని పిలిపించి మాట్లాడి నేనున్నానని భరోసా కల్పించారు.దీంతో సమ్మయ్య కుటుంబం గత రెండు రోజుల క్రితం సొంత గ్రామం అయినా పెరుకపల్లి గ్రామానికి చేరుకుంది.ఎస్సై సతీష్ బుధవారం గ్రామానికి చేరుకొని సమ్మయ్య కుటుంబంతో



మాట్లాడారు. అనంతరం ఎస్సై సతీష్ సహకారంతో సమ్మయ్య కుటుంబంసభ్యులు గతంలో వారు వదిలిపెట్టి వెళ్లిన తమ 12 ఎకరాల భూమి వద్దకు చేరుకొని పోలీసుల సమక్షంలో భూమిని ట్రాక్టర్ తో సాగుచేయడం ప్రారంభించారు.దీంతో ఎస్సై జక్కుల సతీష్ ను గ్రామస్తులు,మండల ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.బాధిత కుటుంబం సైతం ఎస్సై సతీష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు సొంత గ్రామానికి రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఏది ఏమైనా ఎస్సై సతీష్ తీసుకున్న నిర్ణయం అభినందనీయం అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేసున్నారు.

# 'వనదేవతల'కు మొక్కులు చెల్లించుకున్న మంత్రి కొండా సురేఖ



**వరంగల్ సిటీ, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి):**

వనదేవతలైన సమ్మక్క సారలమ్మ లను రాష్ట్ర అటవీ పర్యావరణ మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ బుధవారం దర్శించుకున్నారు. మంత్రి కొండా సురేఖ కొండా మురళీధర్ రావు దంపతులతో పాటు వారి కూతురు సుస్మిత పటేల్, అల్లుడు అభిలాష్, మనవడు శ్రీయాన్స్ మురళీకృష్ణతో కలిసి అమ్మవార్లను దర్శించుకుని, నిలువెత్తు బంగారం సమర్పించారు. తమ మనవడి తలనీలాలు సమర్పించిన అనంతరం సమ్మక్క సారక్కల గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క పూజారులు మంత్రికి అమ్మవార్ల చీరె, పసుపు కుంకుమలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, సమ్మక్క సారక్క జాతరను జాతీయ పండుగగా గుర్తించే దాకా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టు వదలదని మంత్రి సురేఖ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన జాతరను దిగ్విజయవంతంగా చేపట్టిందని గుర్తు చేశారు. దేవాదాయ శాఖ తరపున మంత్రిగా తాను, గిరిజన బిడ్డ, మంత్రి సీతక్క సమ్మక్క సారక్క జాతర ప్రాంత అభివృద్ధి కోసం, సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తున్నామని మంత్రి సురేఖ తెలిపారు. తమ కులదైవమైన సమ్మక్క సారక్కలను ప్రతియేడు దర్శించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతున్నదని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతి బాటలో పయనించాలనీ, రాష్ట్ర ఆర్థిక కష్టాలు గట్టెక్కాలనీ మంత్రి సురేఖ ప్రార్థించారు. రాష్ట్ర ప్రదాత అయిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆశయాల సాధనకు వనదేవతలు శక్తిసామర్థ్యాలను ప్రసాదించాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు.



# కులాల మధ్య చిచ్చు పెట్టవద్దు

ఏటూరు నాగారం, అక్టోబర్ 16, (ప్రజా జ్యోతి)

ప్రజాస్వామ్య బద్దంగా శాంతియుతంగా గొప్ప సంకల్పంతో ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్6 అంబేద్కర్ అందరివాడు అయన విగ్రహమును ఏటూర్ నాగారం కేంద్రం వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేయాలని నిర్ణయించుకొని నిర్మాణం పనులు చేస్తున్న క్రమంలో మా యొక్క హక్కులను కాలరాస్తూ మా యొక్క స్వేచ్ఛకు భంగం కలిగించి దళితులమనే చిన్న చూపుతో మాపై కక్ష సాధింపు చర్యగా దళితులు మా అనుమతి లేకుండా మా వద్దకు రాకుండా ఏ విధంగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తారని కుట్రపూరితంగా అంబేద్కర్ విగ్రహం నిర్మాణం ప్రదేశంలో అక్రమంగా చొరబడి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసినట్లు ప్రకటించుకుని దళితుల మధ్య కొట్లాటలు సృష్టించడం ఎంతవరకు సమంజసమని దళిత ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు మహిళా సంఘాలు మేధావులు ప్రశ్నిస్తున్నారు. అంబేద్కర్ విగ్రహం నిర్మాణం పనులు అడ్డుకున్న అగ్రవర్ణాలను ప్రశ్నించకుండా వారి అడుగులకు మడుగులోత్తుతూ తొత్తులుగా వ్యవహరిస్తున్న కొంతమంది దళితులమని చెప్పుకోవడం సిగ్గుచేటు. కులాల మధ్య చిచ్చు పెట్టవద్దు. అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదు దళిత సంఘాల నాయకులు అంటూ గొప్పలు చెప్పుకునే కార్య కర్తలు అంబేత్కర్ విగ్రహం నిర్మాణం పనులు చేపట్టడం జరిగింది. అంబేత్కర్ విగ్రహం ఏర్పాటు ఇష్టం లేని బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు. దొర. బిఆర్ఎస్ పార్టీలో పనిచేస్తున్న దళిత కార్యకర్తలను ఉసిగొలిపి కులాల మధ్య చిచ్చు పెట్టడం నూ ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ప్రజలు దళితుల ఆగ్రహానికి గురిగాక తప్పదని దళిత ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. కొంత మంది నువ్వు విసిరే వెంగిలాకులకు కక్కుర్తి పడి బాధ్యత గల ప్రజా సంఘాల నాయకులపై అనుచిత వాక్యాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. నిరంతరం ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ ఉద్యమిస్తున్న ఉద్యమ నాయకులపై దుర్భాషలాడుతూన్న నీతి మాలిన వెధవలకు తగిన గుణపాఠం కాలమే సమాధానం చెబుతుంది అన్నారు. ఒక ఉన్నత విద్యావంతుడిగా నిత్యం అవినీతి అక్రమాలను ఏలెత్తి చూపిస్తూ ప్రశ్నిస్తూ ఉండడంతో దళితుడి ఎదుగుదలను చూసి ఓర్వలేక కుట్రపూరితంగా దళితులను దళితులపైకి ఉసిగొలిపి పైశాచిక ఆనందం పొందుతూ నిత్యం ఎస్సీ ఎస్టీ వర్గాల పై అక్రమ కేసులు బనాయిస్తూ అగ్రవర్ణ నాయకులుగా చలామణి అవుతూ దళితులను విభజించి పాలించే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయిస్తున్న నీకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. ప్రపంచ మేధావి బడుగు వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలిని గొప్ప సంకల్పంతో పనిచేస్తున్న తమపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం మానుకోవాలని అన్నారు. అంబేద్కర్ మండల అధ్యక్షుడిగా నిన్ను ఎవరు ఎంపిక చేశారు వావిలాల కిషోర్. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అంబేద్కర్ కమిటీలను రద్దు చేయడం జరిగింది. నీకు నువ్వుగా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడిగా చలామణి అవుతూ దొర వద్ద చిల్లరకు అలవాటు పడి. చిల్లర పైసలు కుక్కకుర్తి పడి ఊసరవెల్లిగా రంగులు మారుస్తూ



ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. వావిలాల కిషోర్ జర్నలిస్టుగా చలామణి అవుతూ. బీఎస్పీ నాయకుడిగా చెప్పుకుంటూ. తిరుగుతూ. మరలా బిఆర్ఎస్ నాయకుడు అంటూ తిరుగుతూ కొంతమంది లుంపెయిన్ గ్రూపులను తయారు చేస్తూ. ఉద్యోగస్తులను బెదిరిస్తూ అక్రమావసులకు పాల్పడుతూ. ఏజెన్సీ గ్రామీణ ప్రాంత అమాయకులకు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మీ గ్రూప్ సభ్యులు. తొ కలసి లక్షల్లో అక్రమ వసూళ్లకు పాల్పడుతూ ఉద్యోగం ఏమైంది తమ డబ్బులు ఇవ్వండి అని అడిగిన వారిపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ వారికి నోటీసులు పంపి డబ్బులు ఇవ్వకుంటా బెదిరింపులకు గురి చేస్తున్నది వాస్తవము కాదా అని ప్రశ్నించారు. సమాజానికి తప్పుడు సంకేతాలు అందిస్తూ తమ పబ్బం గడుపుకుంటూ పూట గడుపుకుంటున్న నీకు మాట్లాడే అర్హత లేదన్నారు. కక్ష సాధింపు చర్యగా కుట్రపూరితంగా రెచ్చగొట్టే వాక్యాలు చేస్తున్న నికు నీ వెనుక ఉండి నిన్ను ఉసిగొలుపుతున్న అగ్రకుల నాయకులకు ప్రజలు గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. హనుమాన్ విగ్రహం వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేయండి మేము కాదనలేదు కదా. గతంలో విగ్రహం ఏర్పాటుకు హడావుడి చేసి కొబ్బరికాయ కొట్టి జెండాలు పాతిన స్థలాన్ని మరిచి. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తున్న స్థలంలో అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా ఇట్టి స్థలంలో కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసిందే గాక ప్రజలను మధ్య పెట్టే విధంగా విగ్రహ ఏర్పాటును అడ్డుకుంటూ చిల్లర రాజకీయాలకు పాల్పడడం నీ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. హనుమాన్ విగ్రహం ఏర్పాటు చేయాలని నీకు నిజంగా ప్రజల మీద ప్రేమ భక్తి ఉంటే అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తున్న స్థలాన్ని వదిలి. గతంలో హనుమాన్ విగ్రహం ఏర్పాటు భూమి పూజ చేసిన స్థలంలో హనుమాన్ విగ్రహంను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దళితులను విడగొట్టి రెచ్చగొట్టే కుట్రలు కుతంత్రాలు పని అక్రమ కేసులు పెట్టించి గ్రామీణ ప్రాంత విద్యావంతులను మేధావులను రౌడీషీటర్లుగా చిత్రీకరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ వర్గాలను ఐక్యం చేసి. మీ అవినీతి అక్రమాలను బట్టబయలు చేస్తూ భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ ప్రకటించి గ్రామస్థాయి నుండి ప్రజలను చైతన్యవంతులను చేసి దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అన్నారు.

## నూతన ఉపాధ్యాయులకు ఘనస్వాగతం పలికిన సీనియర్ ఉపాధ్యాయులు

వెంకటాపూర్(రామప్ప) అక్టోబర్ 16

మేజర్ న్యూస్ సూర్య :ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని వివిధ పాఠశాలల్లో నియామకమై జాయినింగ్ ఆర్డర్ తీసుకోవడానికి మండల విద్యావనరుల కేంద్రం వెంకటాపూర్ కు విచ్చేసిన నూతన ఉపాధ్యాయులకు పిఆర్ టియు టిఎస్ వెంకటాపూర్ మండల శాఖ పక్షాన ఘన స్వాగతం తెలిపారు. వెంకటాపూర్ మండలంలో 5 ఉపాధ్యాయ ఖాళీలకు గాను ఐదుగురు ఉపాధ్యాయులు నియామకమయ్యారు. డిఎస్సీ - 2024 ద్వారా నియామకం కాబడిన ఉపాధ్యాయులు ఆకుల భారతి-ప్రాథమిక పాఠశాల తిమ్మాపూర్,పోలోజు ప్రశాంత్ - ప్రాథమిక పాఠశాల పాలంపేట, తిమ్మాపురం సోనాలిక - ప్రాథమిక పాఠశాల లక్ష్మీదేవిపేట,పంచల రాకేష్,వెకుమరెడ్డి ప్రవీణ్ - నారాయణపూర్ కు ప్రభుత్వం ద్వారా కేటాయించబడ్డారు. వెంకటాపూర్ మండలంలోని వివిధ పాఠశాలలకు విధులు నిర్వహించడానికి నూతనంగా నియామకమైన ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి టి. ప్రభాకర్ స్వాగతం తెలిపి జాయినింగ్ ఆర్డర్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పిఆర్ టియు టిఎస్ వెంకటాపూర్



మండలఅధ్యక్షుడు అడిచర్ల రాజయ్య,జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల కిషోర్ బాబు,సీనియర్ కార్యకర్త వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేల్పుగొండ రవీందర్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సోమిడి కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.


## నూతన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

-జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.




హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 16, ప్రజా జ్యోతి.

అమలులోకి వచ్చిన నూతన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ, పోలీస్, విద్య, విద్యుత్, రవాణా, ఎక్సైజ్, పౌర సరఫరాలు, మైనింగ్, యాంటీ నార్కోటిక్స్, వైద్య ఆరోగ్య, తదితర శాఖల ఉన్నతాదికారులతో భారతీయ నూతన న్యాయ చట్టాలు, ఎన్ఫోర్స్మెంట్, రోడ్డు భద్రత అంశాలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ అవుతున్న రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. సమస్యలపై దృష్టి సారించేందుకు మండల, జిల్లాస్థాయిలో అధికారులు సమన్వయ సమావేశాలను నిర్వహించాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నూతనంగా న్యాయ చట్టాలు అమలులోకి వచ్చాయని అన్నారు. ఐపిసి స్థానంలో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినయం చట్టాలు అమలవుతున్నాయని అన్నారు. ఐపీసీ స్థానంలో భారతీయ న్యాయ సంహిత, సిఆర్పిసి స్థానంలో భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, ఐఈఏ స్థానంలో భారతీయ సాక్ష్య అధినయం చట్టాలు అమలులోకి వచ్చాయన్నారు. ప్రస్తుతం సాంకేతికత ఎంతో పెరిగిందన్నారు. పెరిగిన సాంకేతికతతో నేరాలు కూడా పెరుగుతున్నాయి అన్నారు. అదేవిధంగా నూతన చట్టాలలో మహిళలు, చిన్నారుల రక్షణకు, భద్రతకు అనేక అంశాలు పొందుపరిచి ఉన్నాయన్నారు. జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ శాఖ సంస్కరణలు, చట్టాల అమలు తీరుపై మంచి పేరు ఉందని అన్నారు. జిల్లాలో అధికారుల సమన్వయం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నియంత్రణకు తోడ్పాటునందించాలన్నారు. నూతన న్యాయ చట్టాలపై పోలీస్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల పనితీరు, తీసుకుంటున్న చర్యలపై వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్వో వై. వి. గణేష్, డీసీపీ సలీమా, డీఈఓ వాసంతి, డిఎంహెచ్వో డాక్టర్ లలిత దేవి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కె. నారాయణ, ఏసీపీలు, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# విద్యావనరుల కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఈవో రాము



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, అక్టోబర్ 16 ( ప్రజాజ్యోతి ) :-**
జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రాన్ని జనగాం జిల్లా విద్యాశాఖ అధికారి రాము బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి ఉద్యోగుల హాజరు రిజిస్టర్లు, అలాగే ఇన్ వార్డు, ఔట్ వార్డు తదితర రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది సమయపాలన విధిగా పాటించాలని, అన్ని రకాల రికార్డులను క్రమం తప్పకుండా మెయింటేన్ చేయాలని లేదా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ మండలానికి నూతనంగా నియామకం అయిన ఉపాధ్యాయులకు జాయినింగ్ పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సంపత్, ఎం ఆర్ సి సిబ్బంది గిరి, రమేష్, లవన్, జ్యోతి, వెంకటేశ్వర్లు, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ రైస్ మిల్ పై టాస్క్ ఫోర్స్ దాడులు

**-పిడిఎస్ బియ్యం 22 క్వింటాళ్లు (సుమారు) విలువ 57,200/-**



**నెక్కొండ:ప్రజాజ్యోతి**
వరంగల్ పోలీస్ టాస్క్ ఫోర్స్, నెక్కొండ పోలీసువారి ఆధ్వర్యంలో అక్రమంగా పీడీఎస్ బియ్యం డంప్ చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు నెక్కొండ పోలీసులతో కలిసి టాస్క్ ఫోర్స్ కనకదుర్గా రైస్ మిల్లు దాడులు జరిపారు.సుమారు 22 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. కనకదుర్గా రైస్ మిల్లు యజమాని గోనే ఆనందం, వ్యాపారం,నెక్కొండ పోలీస్ పరిధిలోకి వచ్చే అప్పల్‌రావుపేట గ్రామం అతని వద్ద నుండి 08 ద్విచక్ర వాహనాల టీవీలు ఎక్సెల్ నుండి లోడ్ అవుతున్న సుమారు 22 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.విచారణలో నెక్కొండ మండలం చుట్టుపక్కల గ్రామాల నుంచి పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి అధిక ధరలకు రవాణా చేసి అక్రమంగా లబ్ధి పొందుతున్నట్లు వెలుగులోకి వచ్చింది. నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న ఆస్తులను,8 మంది ద్విచక్ర వాహనదారులను తదుపరి చర్యల నిమిత్తం నెక్కొండ పోలీసులకు అప్పగించారు. ఈ దాడులలో పాల్గొన్న టాస్క్ ఫోర్స్ ఏసీపీ.మధుసూదన్,సిఐ. బాబూలాల్,టాస్క్ ఫోర్స్ బృందం,నెక్కొండ పోలీసులు.

# విద్యార్థుల జీవితాలతో చెలగటం అడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం






**- పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్స్ ను వెంటనే విడుదల చేయాలి**

**- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి**

**- ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్**

**- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అశోక జంక్షన్ లొ ధర్నా**

**హన్మకొండ, అక్టోబర్16(ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. బుధవారం నగరంలోని అశోక జంక్షన్ సర్కిల్ వద్ద ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 8 వేల కోట్ల దాకా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ పెండింగ్లో ఉన్నాయన్నారు రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థులు గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలు తమ కాలేజీలు నడపలేమని బంధు నిర్వహించి దీక్షలు చేపట్టారన్నారు. ప్రైవేటు యజమాన్యాలు కళాశాలలు బందు పెట్టడం వలన విద్యార్థులు అయోమయంలో పడుతున్నారన్నారు. ఇంత జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు విద్య రంగంలోని సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ,, బీసీ, మైనార్టీ గురుకులలకు సొంత భవనాలు లేవన్నారు. అద్దె భవనాల్లో ఉండడం వలన దసరా సెలవులు అయిపోయిన తర్వాత గురుకులాలకు వెళ్తే ప్రభుత్వం ఆ అద్దె భవనాల కిరాయి చెల్లించకపోవడంతో అక్కడ ఉన్న భవనాల యజమానులు గేట్లకు తాళాలు వేసిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉంది అన్నారు. ఇంత జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రానికి విద్య శాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందుల ను ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పైన స్పందించి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ను అలాగే స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలి రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి అని అన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్ కుమార్, అభిషేక్, ప్రదీప్, సాయి, సందీప్, రాజ్ కుమార్, అనూష, ప్రవళిక, అంజలి, శిరీష, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లను చేయాలి





**-దొడ్డు, సన్న రకం ధాన్యం ధర బోర్డులను ఏర్పాటు చేయాలి.**

**-జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 16, ప్రజా జ్యోతి.**
జిల్లాలో ధాన్యం కొనుగోలుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పై ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద దొడ్డు, సన్న రకం ధాన్యానికి సంబంధించిన కనీస మద్దతు ధర తెలిపే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. దొడ్డు, సన్న రకం ధాన్యాల కొనుగోలుకు వేరువేరు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం రూ.500లను బోనస్ ప్రకటించిందని, వాటి కొనుగోలులో జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. సన్న రకం ధాన్యాన్ని గుర్తించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డిజిటల్ మైక్రో కాలిపర్స్, ప్యాడి క్లీనర్స్, డ్రయ్యర్స్ ను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యం బస్తాలకు ఎరుపు రంగు దారంతో కుట్లు వేయాలన్నారు. దొడ్డ రకం ధాన్యం సంచులకు ఆకుపచ్చ రంగు దారంతో కుట్లు వేయాలన్నారు. సన్నరకం ధాన్యం నింపే కొత్త సంచులను తిరగేసి ధాన్యం నింపిన అనంతరం వాటికి సంబంధించిన వివరాలను సంచులపై ఎస్ గుర్తుతో పాటు సెంటర్ నెంబర్ స్టెన్సిల్తో మార్క్ చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కు సంబంధించి వ్యవసాయ అధికారులు అందించిన టోకెన్ ఆధారంగానే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలును చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఉమారాణి, మేనేజర్ మహేందర్, జిల్లా సహకార అధికారి నీరజ, అసిస్టెంట్ రిజిస్టార్ శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ జేడీ రవీందర్ సింగ్, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ, ఇతర అధికారులతో పాటు ప్యాక్స్ కార్యదర్శులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు పాల్గొన్నారు.